17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 11 ఏప్రిల్ 2024 | పేజీలు 11

## కూలీల సంఖ్యను
# మరింత పెంచాలి

ఉపాధి హామీ పనులపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:

ఉపాధి హామీ పథకం కింద పనుల కల్పనలో కూలీల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం రాప్తాడు గ్రామపంచాయతీ, ప్రసన్నాయనపల్లి పంచాయతీ పరిధిలోని పండమేరు వంకలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.



ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలందరికీ ఓటు హక్కు ఉందా అంటూ

మిగతా 2లో




# నిండా నిర్లక్ష్యం..!

రోగులంటే లెక్కలేని తనం

- క్యాజువాలిటీలో రోగుల హాహాకారాలు
- వైద్యం అందాలంటే గంటల తరబడి వేచి చూడాలా
- వైద్యులు సిబ్బందితో వాగ్వివాదం

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వైద్యం కోసం వచ్చిన రోగులు సరైన విధంగా స్పందించడం లేదంటూ వాగ్వివాదానికి దిగుతున్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నగరంలో మంగళవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగ బాధ్యతలు చేస్తున్న యువకుడు స్వల్ప గాయాల పాలయ్యాడు. దీంతో అతను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రాగా అతనికి గంటల తరబడి వేచిపున్న, వైద్యం అందించే వారు లేకపోవడంతో అక్కడి వైద్యులు సిబ్బందితో వాగ్వివాదానికి దిగాడు.

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

ఇలాంటి పరిస్థితి దాపురించినందుకు సిగ్గుగా ఉందంటూ వారిపై తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. అత్యవసర పరిస్థితుల్లో ఇలాగే వ్యవహరిస్తారా అంటూ అతను ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో అతనిని సముదాయించి టూ టౌన్ పోలీస్ స్టేషను తరలించారు. మరో హౌస్ సర్జన్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ రోగి ఓపిని తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తనకు వైద్యం అందించండి మహాప్రభో అన్న కూడా ఎవరూ

02

## మూడు నియోజకవర్గాల్లో...
# ముని'రత్నం' 'ప్రభా'వం!!



డాక్టర్ కే. మునిరత్నం
సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సాసైటీ

ఓ బలమైన వ్యక్తిని చేజార్చుకుంటున్న టీడీపీ

- వైసీపీలో పనిచేసేలా ఓ ముగ్గురు ముఖ్య నేతల పైరవీలు
- రాజకీయ అడుగులపై అభిమానుల ఎదురుచూపులు

అందరివాడు. బలిజకులంలో పుట్టిన బంగారు. ఎందెందు వెతికిన ఎక్కడా చెడ్డ పేరు లేదు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం. సొసైటీ ద్వారా ఎందరికో ఎన్నో చేస్తూ కరువు జిల్లా అనంతలోనీ ఆ మూడు నియోజకవర్గాల్లో ఆయన్ను ముని"రత్నం"గా చెప్పవచ్చు. ఓటు బ్యాంకు కలిగిన బలమైన వ్యక్తిగా, సంఘ సేవకర్తగా, సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఎందరికో అక్షర జ్ఞానం ప్రసాదించిన మహనీయులుగా మంచి పేరే ఉంది. అంతటి వ్యక్తి 2024 ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకి కీలకంగా మారుతాడు అన్నదానిపై అనంత జిల్లాలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

మిగతా 4లో

n అనంతపురం, మేజర్ న్యూస్ -

## బలోపేతం దిశగా
# దగ్గుపాటి



- నగరంలో యువత బైకులతో భారీ ప్రదర్శన
- ఫుల్‌జోష్‌తో పనిచేస్తున్న మూడు పార్టీలు

- గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం టీసీ వరుణ్
- రోజురోజుకి పెరుగుతున్న వలసలు..
- నారాయణపురం పంచాయతీలో 100 కుటుంబాలు వైసీపీలోకి
- 36వ డివిజన్‌లో అభ్యర్థి సతీమణి విస్తృత ప్రచారం
- జెండాలు వేరైన అజెండా ఒకటేనంటూ జనంలో నినాదాలు
- అభ్యర్థికి తోడుగా నిత్య ప్రచారంలో జేఎల్, రాయల్

వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసేలా విజయమే లక్ష్యంగా బిజెపి, జనసేన, టిడిపిలోని అన్ని వర్గాలను కలుపుకొని బలోపేతం దిశగా దగ్గుపాటి అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే అనంతపురం అర్బన్ వ్యాప్తంగా పలువురు టీడీపీ గూటికి చేరుకున్నారు. అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కు చేదోడుగా ఆయన సతీమణి శ్రీలక్ష్మి అనంత ప్రజలకు చేరువగా తన ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది.

n అనంతపురం, మేజర్ న్యూస్ -

04



## భాజపా గెలుపే లక్ష్యంగా
# పనిచేద్దాం

- ప్రతి గడపకి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించండి
- ఎన్డీఏ కూటమి విజయం దాదాపు ఖరారు అయింది
- పక్క ప్రణాళిక ద్వారా ఎన్డీఏ కూటమి అభ్యర్థికి ప్రచారం నిర్వహిద్దాం

ధర్మవరం మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పక్కా ప్రణాళికతో నియో జకవర్గంలో ప్రచారం నిర్వహిద్దామని పరిటాల శ్రీరామ్ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో

03



## చంద్రబాబు మాయ మాటలు
# నమ్మకండి

### ప్రచార కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్

తలుపుల, మేజర్ న్యూస్ : టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఎన్నికల వచ్చాయంటే ప్రజలకు మాయ మాటలు చెప్పడం, బురిడీ కొట్టించడం ఆయనకు పరిపాటి అని చంద్రబాబు

మిగతా 3లో

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, ఇంటి వద్ద కాన్పులు అంత సురక్షితం కాదని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎండి షఫీ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి హాజరైన 27 మంది గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎండి షఫీ గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. గర్భస్థ సమయంలో వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, మందులు, మాత్రల ప్రాముఖ్యతను వివరించారు. వేసవి దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల దిశా నిర్దేశం చేశారు. నీరు అధికంగా తాగాలని, ఓ ఆర్ ఎస్ ద్రావణం వినియోగించాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఎండలో తిరగరాదని చెప్పారు. ఆడ, మగ అన్న తేడాలు మంచిది కాదని ఇద్దరూ సమానమే అన్న భావన కలిగి ఉండాలన్నారు. బృణ హత్యలకు పాల్పడ రాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సి ఓ భగవాన్ దాస్, ల్యాబ్ టెక్నీషియన్, సిహెచ్ఓ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన హాస్టల్ వర్కర్ నాగరాజు గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అల్లుడు దేవినేని ధర్మతేజ హాస్పిటల్‌కు వెళ్లి నాగరాజు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయనతో పాటు శెట్టూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు. అలాగే కుటుంబాన్ని పరామార్శించి తెలుగుదేశం పార్టీ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# టీడీపీ సీనియర్ కార్యకర్తకు నివాళులర్పించిన మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మదనహళ్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల హనుమంత్ అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి కాలు శ్రీనివాసులు మృతిని స్వగ్రామానికి వెళ్లి హనుమంతు మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి పార్టీపరంగా , వ్యక్తిగతంగా మా అండ దండాలు ఉంటాయని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఆ కుటుంబానికి కాలు శ్రీనివాసులు లగాడ సానుభూతి ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి,నాగలి రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హెచ్‌ఆర్జి శ్రీరాములను మర్యాదపూర్వకంగా కలిసిన మెట్టు గోవింద్ రెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** కర్ణాటక మాజీ ఎంపీ హెచ్‌ఆర్సి శ్రీ రాములు ను రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డి హీరేహాళ్ పట్టణంలోని హెచ్‌ఆర్సి రాములు నివాసంలో రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యే గా గెలవాలని, మా సహకారాలు కచ్చితంగా నీకు ఉంటాయని ఆయన మెట్టు గోవింద్ రెడ్డి కి చెప్పినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి, భోజరాజు నాయక్, సింగాడి జగదీష్, తొండే వెంకటేశులు, రవీంద్రనాథ్ రెడ్డి, రాళ్లతిమ్మారెడ్డి, గొల్ల సురేష్, మురళీమోహన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పల్లి గ్రామంలో వాలంటీర్లు రాజీనామా

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని కాలువపల్లి గ్రామ సచివాలయాంలో పనిచేస్తున్న 12మంది వాలంటీర్లు మూకుమ్మిడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను కాలువపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాకు అందజేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లు ప్రభావతి, సావిత్రి, పవన్, చంద్రబాబు, వీరా, ప్యారిజ, బేబీ, భానుమతి, ఉమేష్ నాయక్, నాగమణి, అపర్ణ, సాయి మనోజ్ ఉన్నారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్నామని అలాంటి మాపై ప్రతిపక్షం వారు లేని పోని నిందలు వేస్తున్నారని అందువలన వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేసి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి, విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# నిండా నిర్లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో అతను రెండవసారి ఓపిని తెచ్చుకొని వైద్యం చేయించుకుని వెళ్ళిపోయాడు. కనీసం పట్టించుకునే నాథుడే లేరా అంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇదిలా ఉండగా అదే సమయంలో నగరంలో బుల్లెట్ వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి వైద్యం అందించడంలో అక్కడి వైద్యులు సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో అక్కడ పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోయింది. వారు చేసేది లేక తమ కుటుంబ సభ్యులు బంధువులకు సమాచారం అందించారు. దీంతో పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న వారి బంధువులు వైద్యులతో వాగ్వివాదం చేశారు. రోగులంటే పట్టించుకోరా అంటూ వైద్యం అందాలంటే గంటల తరబడి వేచి చూడాల్సిందేనా అంటూ వారిని వారించారు. ఎప్పటికప్పుడు వైద్యం అందిస్తే ప్రజలెందుకు ఇబ్బందులు పడతారంటూ వారిని ప్రశ్నించారు. ఇదే తంతు రోజువారీగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతోంది. దీనికి అడ్డుకట్ట వేసే వారే లేరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## పర్యవేక్షణ లోపం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న నిర్లక్ష్యానికి కారకులు ఎవరు అనేది ప్రస్తుతం సమాధానం దొరకని ప్రశ్నగా మిగిలింది. కనీసం లెక్కలేని తనం రోగులంటే జవాబుదారీతనం లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న తీరుతో రోగులు తీవ్ర అవస్థలు



పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో వైద్యులపై అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యం అందించకుండా గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితికి ఎవరు కారణమని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయా విభాగాలలో నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండడంతో వీరి ఇష్టానుసారం వ్యవహారమే ఇలాంటి వ్యవహారానికి ప్రధాన కారణం అని అర్థమవుతుంది. దీనికి తోడు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ వ్యవహారం ఆనవాయితీగా మారిపోయింది. విధులకు హాజరు కాకపోయినా విధులకు హాజరైన వేరే చోట ఉంటూ విధులు నిర్వహిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిత్యం పర్యవేక్షణ లేకపోతే ఇదే పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా షిఫ్ట్ సమయాలలో ఉన్నతాధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని కోరుతున్నారు. నైట్ షిఫ్ట్ లో తప్పనిసరిగా సెక్యూరిటీ సిబ్బంది సంఖ్యను మరింతగా పెంచాలని వైద్యులు వైద్య సిబ్బంది కోరుతున్నారు.

రాత్రి సమయం కావడంతో మద్యం మత్తులో రోగులు వస్తున్నారని తమపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ దూషిస్తున్నారని వారు వాపోతున్నారు. తప్పనిసరిగా నైట్ షిఫ్ట్ లో సెక్యూరిటీ సిబ్బందిని పెంచుతూ సూపర్వైజర్ల సంఖ్యను కూడా పెంచాల్సిన అవసరం చాలా ఉందని అంటున్నారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యకు పరిష్కారాన్ని అధికారులు చూపుతారా లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారా అనేది వేచి చూద్దాం.

# కూలీల సంఖ్యను మరింత పెంచాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ ఆరాతీశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత ముఖ్యమైనదని, ఈనెల 14వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఇందులో చిరునామా మార్పుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వేసవిలో ఎండ ఎక్కువగా ఉంది, నీడ ఏర్పాటు చేశారా, మంచినీరు సౌకర్యం కల్పించారా, ఏ సమయంలో పనులకు వచ్చారు, ఎంత సమయం వరకు పనులు చేస్తారు, ఎక్కడి నుంచి పనులకు వచ్చారు, పనుల ప్రదేశం నుంచి మీ గ్రామానికి ఎంత దూరం ఉంది, తదితర వివరాలను కూలీలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ రెండు నెలలుగా కూలీ డబ్బులు రాలేదని, కూలీ డబ్బులు ఇప్పించాలని కోరారు.

రాప్తాడు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో, ప్రసన్నాయనపల్లి గ్రామపంచాయతీలో తాగునీరు, పంచాయతీ నీరు రావడం లేదని తెలిపారు. ఉపాధి కూలీలకు కూలీ అందించే విషయంలో ఉన్నతాధికారులతో మాట్లాడుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బీసీ కాలనీలో, ప్రసన్నాయనపల్లి గ్రామపంచాయతీలో తాగునీరు అందించడంపై మానిటర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, ఏపీడి అనూరాధ, ఈఓఆర్డీ నరసింహారెడ్డి, ఏవో రత్నాబాయి, పిఓ, ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## 12వ తేదీ ఎర్రగుడి గ్రామంలో

# విజయసంకల్ప యాత్ర

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీపీ పెద్దన్న కన్వీనర్ మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు మండలంలోని ఎర్రగుడి గ్రామంలో యువ నేత ప్రణయ రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున శుక్రవారం మధ్యాహ్నం బెలుగుప్ప మండల కేంద్రంలోని శ్రీ ఎర్రితాత గుడి దగ్గర నుండి బైక్ ర్యాలీగా బయలుదేరడం జరుగుతుంది.

కావున ఈ కార్యక్రమానికి మండలంలోని జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, బెలుగుప్ప ఆవులన్న సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు పుష్పావతి, రేఖమ్మ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగిరెడ్డి మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు మరియు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు.

# శ్రీ నెట్టికంటి భక్తులకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్న భగత్ సింగ్ ఆటో యూనియన్ డ్రైవర్లు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం పరిధిలోని కసాపురం శ్రీ నెట్టకంటి ఆంజనేయస్వామి రథోత్సవం సందర్భంగా బుధవారం భగత్ సింగ్ ఆటో యూనియన్ డ్రైవర్లు భక్తులకు గుంతకల్లు నుండి కసాపురానికి 10ఆటోలు పైన ఉచిత ప్రయాణం కల్పించడం జరిగింది. ఇలా కొన్ని సంవత్సరాల నుండి ఆటో కార్మికులు భక్తులకు సేవ చేయడం జరుగుతుంది. అదేవిధంగా చాలాసార్లు అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగిందని, కార్మికులు సేవలో ముందుంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్, రవి, సుధాకర్, దాసరి, మురళి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఏఆర్ ఎస్ఐపై మహిళ ఫిర్యాదు




**తనకు న్యాయం చేయాలంటూ ఎస్పీని ఆశ్రయించిన మహిళ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 14వ బెటాలియన్ ఏ ఆర్ ఎస్ ఐ చంద్రశేఖర్ తనపై అఘాయిత్యం చేసి తనను బెదిరించి తనను వేధిస్తున్నాడని గిరిజన మహిళ సమావేశం లో మాట్లాడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై అత్యాచారం చేసి అఘాయిత్యానికి పాల్పడ్డాడని తన ద్వారానే నాకు కుమార్తె జన్మించినట్లు నా భర్త ఇంట్లో ఉన్న సమయంలోనే తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఇప్పుడు తనను తీవ్రంగా వేధిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. ఈ సందర్భంగా బాధితురాలు అంజలి మాట్లాడుతూ గత కొద్ది కాలంగా శారీరకంగా మానసికంగా ఏ ఆర్ ఎస్ ఐ తనను వేధిస్తున్నాడని ఈ అంశానికి సంబంధించి బుక్కరాయసముద్రంలో పంచాయతీ చేస్తానని మరోసారి తనపై అఘోహిత్యం చేశాడంటూ ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

దీంతో జిల్లా ఎస్పీని కలిసి తన బాధను వెళ్లగక్కుకున్నానని తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటింగ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలా వీరా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మాయ మాటలు నమ్మకండి

▸▸ మొదటి పేజీ తరువాయి

మాయ మాటలు నమ్మవ ద్దని జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఓటర్లను కోరారు. బుధవారం తలుపుల మండల పరిధిలోని తురక వాండ్లపల్లి, కొరు గుట్ట పల్లి, ఎర్రసానిపల్లి, మాడికవాండ్లపల్లి, బురుజుపల్లి తదితర గ్రామా లలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యం లో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో మమేకమైన ఆయన వారితో మాట్లాడుతూ గతంలో అధికారం చేప ట్టి అమలు చేయలేని హామీల మేనిఫెస్టోను వెబ్సైట్ నుండి డిలీట్ చేసారని, తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం ఎన్నిక లకు ముందే ఆ పార్టీ నాయకులు మాట తప్పారు. నిన్నటి వరకు సూపర్ సిక్స్ అంటూ అమలు చేయలేని హామీల నిచ్చిన కూటమి సభ్యు లు నేడు సూపర్ సిక్స్ ను రద్దు చేస్తూ కొత్త మేనిఫెస్టోను విడుదల చేస్తామంటూ మరో సారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి కొత్త ఎత్తుగడలు వేస్తు న్నారని బిఎస్ మక్బూల్ విమర్శిం చారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి మనుగుడే కష్టమైన తరుణంలో పార్టీని ఎలా గట్టెక్కించాలో తెలియని చంద్రబాబు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, అందులో భాగంగానే అలవి కానీ హామీల మేనిఫెస్టోను చూపించి ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నారని కూట మి సభ్యులపై ఆయన ధ్వజమెత్తారు. కావున ఇచ్చిన హామీలలో 99% నెరవేర్చిన సంక్షే మ సారధి జగనన్న గడచిన ఐదేళ్లలో నిరుపేదలకు చేసిన మేలును గుర్తుంచుకొని రెండవసారి ముఖ్య మంత్రిని చేయడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారిని అభ్యర్థించారు. అదే విధంగా రాబోయే ఎన్నికల కోసం ప్రజల కు రెండింతల మేలు చేకూర్చే విధంగా ప్రజా మేనిఫెస్టోను ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో విడుదల చేయబోతు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర సీఈసీ సభ్యుల పూల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, మండల కన్వీనర్ ఫయాజ్, మాజీ జడ్పిటిసి కుల శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, కుర్లి శివారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి



గల 95 వేల గృహాలకు,ఒక్కొక్క గృహానికి కనీసం 20 మార్లు వారి ఇంటికి వెళ్లి ప్రచార కరపత్రం అందించి కమలం గుర్తుకు ఓటు వేసే విధంగా కూటమి నాయకులు ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. ధర్మవరం పట్టణంలో గల శారదానగర్ లో ఉన్న ఎన్డీఏ కార్యాలయంలో భాజపా జనసేన నాయకులతో కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్,పరిటాల శ్రీరామ్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు సమన్వయంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. రానున్న 30 రోజులు చాలా కీలకమైనవని ఈ 30 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి భారతీయ జనతా పార్టీని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో ధర్మవరం నియోజకవర్గంలో అవినీతి,దౌర్జన్యం, అరాచకం లేని ధర్మవరాన్ని తయారు చేసుకుందామని సత్య కుమార్ యాదవ్ కోరారు.

తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ భాజపా అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ప్రచారం నిర్వహించాలని అందులో ఎవ్వరూ ఎటువంటి సందేహం పెట్టుకోవద్దని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న అవినీతి అరాచక వైఎస్సార్సీపీని తరిమికొట్టాలంటే సత్య కుమార్ యాదవ్ ని గెలిపించాలని, ధర్మవరంలో భాజపా జెండా ఎగిరి తీరాలని పరిటాల శ్రీరామ్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కూటమిలో గల మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని పరిటాల శ్రీరామ్ నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో గల పంచాయతీ,వార్డులలో గల నాయకులు మండల కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు, పార్టీ కమిటీ మండల అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు,సెక్షన్ ఇంచార్జిలు,వార్డ్ అధ్యక్షులు,వార్డ్ కమిటీ సభ్యులు, తెలుగు యువత,తెలుగు, ఐ.టి.డి.పి, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కుల సాధికారిక కమిటీ సభ్యులు,టిఎన్ఎస్ఎఫ్,టిఎన్టియుసి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఎన్.బి.కె,ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వార్డుల వారీగా పంచాయతీల వారీగా ప్రతిరోజు మీ పరిధిలోగల ఇంటింటికి వెళ్లి హిందూపురం పార్లమెంటు స్థానానికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీకే పార్థసారథి సైకిల్ గుర్తుకి,ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న సత్య కుమార్ యాదవ్ కమలం గుర్తుకి ఓటు వేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరిటాల శ్రీరామ్ కూటమి నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

# ఎన్‌డిఎ కూటమిని ఆశీర్వదించండి

## - ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్‌డిఎ కూటమి గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అశేష జానవాహిని మధ్యన ఈ 5సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను మీరు ఒక్క ఓటు సైకిల్‌కి వేసి మీకు మీరే విముక్తి ని ప్రసాదించుకోవాలని మళ్ళీ జగన్ అధికారం చేపడితే రాష్ట్రం మరో బీహార్ అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తు కు ఓటు వేసి చంద్రబాబు ను ముఖ్యమంత్రి చెయ్యాలని గ్రామస్థులను గుమ్మనూరు జయరాం అభ్యరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనారిటీ సభ్యులు మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు అందరు పాల్గొన్నారు.

# పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి : రోడ్ షోలో అమిలినేని, అంబికా



**శెట్టూరు, మేజర్ న్యూస్** : కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబికా మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లోను వెనుకపడిపోయిందని, ఉన్న పరిశ్రమలు సైతం రాష్ట్రం వదిలి వేరే రాష్ట్రలకు వెళ్లిపోయాని ఇటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని అన్నారు. అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వ్యవసాయం తప్ప మరి ఆధారం లేదని, ఎంతో మంది యువత ఉన్నత చదువులు చదివి ఇతర రాష్ట్రలకు వలసలు వెళుతున్నారని, వ్యవసాయానికి నీళ్లు లేక ఎంతో మంది రైతులు కూడా వలసల బాట పట్టారని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు గారిని ఒప్పించి ప్రభుత్వం తీసుకున్న భూమిలో ఎదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేయించి యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబు నాయుడి గారి చేతుల్లో ఉందని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలాని అభ్యర్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కంబదూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# 96టెట్రా పాకెట్లు స్వాధీనం : ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**డి హీరేహల్, మేజర్ న్యూస్** : అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని, అతని వద్ద నుండి 96 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని సోమలాపురం చెక్పోస్ట్ వద్ద ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వాహనాలు తనిఖీ చేపడుతుండగా ఉత్తరాల గ్రామం చెందిన బోడేరా పల్లి మారుతి అనే వ్యక్తి పక్క రాష్ట్రం నుంచి కర్ణాటక మద్యం ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా అతని దగ్గర ఉన్న టెట్రా పాకెట్ల, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రతిరోజు మండలంలోని వాహనాలు తనిఖీ చేయడం, గ్రామాలలో అల్లర్లు కాకుండా గస్తీ ఏర్పాటు చేయడం, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిదినం నిఘ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. మండలంలోని గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, గ్రామాలలో అనుమానిత వ్యక్తులు తిరిగిన, పేకాట మద్యం తదితర కార్యకలాపాలు చట్ట విరుద్ధమని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామాలలో స్నేహపూరితంగా ప్రజలు వ్యవహరించాలని ఆయన మండల ప్రజలకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ నుంచి టీడీపీలో చేరిన యువకులు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం జెల్లిపల్లి గ్రామానికి వైసీపీ పార్టీకి చెందిన యువకులు కళ్యాణదుర్గం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన యువత కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీకి అఖండ మెజార్టీ వచ్చేలా చూడాలని సురేంద్ర బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్త వెంకటరమణ స్వామి కళ్యాణం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని చింతలపల్లి గ్రామ సమీపన వెలసిన చింతల కొత్త వెంకటరమణ స్వామి దేవాలయంలో బుధవారం అత్యంత వైభవంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రాచారాలను స్వామివారి కళ్యాణం నిర్వహించి ఇందుకు భక్తులు పాల్గొని స్వామివారికి పలాపుష్పం సమర్పించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# నేడు మురడి ఆంజనేయ స్వామి రథోత్సవం

## ఘనంగా ముత్యాల పల్లకి ఊరేగింపు



**డి హీరేహల్, మేజర్ న్యూస్** : నేడు ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మురిడి గ్రామంలో వెలసిన శ్రీ మురడి ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ఆలయంలో ఉదయం నుండి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు, హోమం, తదితర పూజలు నిర్వహిస్తూ సాయంత్రం ముత్యాలపల్లికి గ్రామంలో పూరవీధుల్లో భక్తిశ్రద్ధలతో, భజన కార్యక్రమాలతో పల్లకిని ఊరేగించారు. అనంతరం లంక దహనం చేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఉదయం దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు నిర్వహించామని, ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమం తదితర కార్యక్రమాలన్నీ ఏర్పాటు చేసినట్లు ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు మరియు పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామికి పడిపూజ మహోత్సవం



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు క్రోధి నామ సంవత్సర మొదటి బుధవారం సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామికి 18 మెట్ల పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే గంగా పూజ, నేయి అభిషేకం, పంచామృత అభిషేకం, మహా మంగళారతి నిర్వహించి, సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తిని ప్రకారం ఉత్సవం నిర్వహించి 18 మెట్ల ను పూలతో అలంకరించి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాలవేసిన వేలూరు బసవరాజు, సిద్దు, రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 18 మెట్ల పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిమ్మప్ప, చిక్కన్న, ఆలయ అధ్యక్షులు నాగభూషణ, పూజారి వినయ్, ప్రకాష్, సుధాకర్, బొట్టు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి గ్రామోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండల పరిధిలోని పెద్ద పేట గ్రామంలో బుధవారం ఉగాది పండుగ సందర్భంగా గ్రామస్తులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ఆకు పూజలు వడమాల సేవలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం గ్రామస్తులు ఒక పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఉంచి పురవీధుల గుండా ఊరేగింపుగా సాగించారు. ఇందుకు భక్తులు స్వామి వారికి ఫలాపుష్పం సమర్పించి భక్తి చాటుకున్నారు.







# బలోపేతం దిశగా దగ్గుపాటి

▸▸ మొదటి పేజీ తరువాయి

బుధవారం జనసేన పార్టీ అధ్యక్షుడు టీసీ. వరుణ్ ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజాస్వామ్య పరిరక్షణ మా లక్ష్యం అంటూ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ముందుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ బైక్ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల మీదుగా రాయల్ ఫంక్షన్ హాల్ కు చేరుకొని అక్కడ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. టి సి వరుణ్, దగ్గుపాటి ప్రసాద్, అంబిక లక్ష్మీనారాయణలను మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి,అంబికా గెలుపు కోసం కృషి చేస్తానని టిసి వరుణ్ స్పష్టం చేశారు. ఆయన ఇచ్చిన పిలుపుకు దగ్గుబాటి సంతోషం వ్యక్తం చేస్తూ వరుణ్ అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోను అంటూ స్పష్టం చేశారు.

### అభ్యర్థి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మీ జనంలో విస్తృతంగా ప్రచారం

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రచారంలో జోరు పెంచింది. ఓ వైపు దగ్గుపాటి ప్రసాద్ తో పాటు ఆయన సతీమణి శ్రీలక్ష్మి కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 36వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ రాజారావ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ పథకాలతో పాటు టీడీపీ అధికారంలోకి రాగానే దగ్గుపాటి చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. కాలనీల్లో మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల హారతులు పట్టి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రజల స్పందన చూస్తుంటే.. కచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుపు సాధిస్తుందని అన్నారు. కచ్చితంగా ఈ ఎన్నికల్లో అర్బన్ నియోజకవర్గంలో దగ్గుపాటి గెలవడంతో పాటు రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజారావు, టిడిపి నాయకులు ప్రవీణ్, సుధాకర్, రాహుల్, లలిత, అనిలా, శ్రీ లత, అనితా, సులోచనమ్మ, ఆర్. శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నారాయణపురం పంచాయతీలో వైసీపీకి షాక్

### ఎంపీటీసీతో పాటు 100 కుటుంబాలు వైసీపీలో చేరిక

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో వైసిపికి గట్టి షాక్ తగిలింది. నారాయణపురం ఎంపీటీసీ 3 సభ్యురాలు మహబూబ్ జాన్ అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఆమెతో పాటు మరో 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో నుంచి వైసీపీలోకి చేరారు. దగ్గుపాటి కార్యాలయంలో వారికి కండువాలు వేసే సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ భర్త హాజీవలి మాట్లాడుతూ తాము వైసీపీలో ఇముడ లేకపోతున్నామని.. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. మరోవైపు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పార్టీలో మీకు ఈ సముచిత స్థానం ఉంటుందని



ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాయల్ మురళి, బోయపాటి అనంతబాబు, బోయపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- ఏర్పాట్లన్నీ ముందుగా పూర్తి చేయాలి
- ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు మార్చి నెల 16వ తేదీన సార్వత్రిక ఎన్నికలు - 2024 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి రిటర్నింగ్ అధికారిగా జిల్లా కలెక్టర్ ఉంటారన్నారు. ఏఆర్ఓగా సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డిని నియమించడం జరిగిందని, నామినేషన్లకు సంబంధించిన మెటీరియల్ మొత్తం పూర్తిగా చదివి ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలన్నారు. ఈ ప్రక్రియ కోసం కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అంజన్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి : జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామపంచాయతీలో బుధవారం తాడిపత్రి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, పరిమి చరణ్, దడియాల ఆది చలమారెడ్డి, మెకానిక్ బాబు, తిరపురం నీలకంత, ఫిరోజ్ భాషా, నీలకంఠారెడ్డి, ఏపీ ఫైబర్ నెట్వర్క్ చందు పత్తికొండ బాలు, చంద్ర, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.





## మూడు నియోజకవర్గాల్లో...

# ముని'రత్నం'- 'ప్రభా'వం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### మరిన్ని వివరాలను ఒకసారి పరిశీలిస్తే...

### ఆ మూడు నియోజకవర్గాల్లో ఆయన అభిమానులే.. ఓటర్లు

అనంతపురం జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గం, సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గాలపై డాక్టర్ కే. మునిరత్నంకు చాలా మంచి పేరే ఉంది. ఆయన అభిమానులు, ఆ నియోజకవర్గంలో ఆయన ఆదేశిస్తే పని చేసేవారు వేలల్లోనే ఉన్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మరి ముఖ్యంగా అనంత అర్బన్ లో బలిజ కులస్తులలో మునిరత్నంకు చాలా మంచి పేరు ఉంది. ఇక్కడ ఆయన ఓటు బ్యాంకు కూడా చాలానే ఉందని తెలిసింది. ఈ అర్బన్ పరిధిలోని ఎందరో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా భోజనాలు, మహిళలకు చీరలు, విద్యార్థుల విద్యకు సంబంధించిన సామాగ్రి ఉచితంగా పంపిణీ, ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడం లాంటి సేవా కార్యక్రమాలు ఈయన తరచూ చేస్తూ ఉంటాడు. అందువల్లే అర్బన్‌లో కూడా ఈయన్ను అభిమానించే వారు చాలామంది ఉన్నారు. ఇదే కాక రాప్తాడు, పుట్టపర్తిలోని పలు గ్రామాల్లో ఈయనకు చాలా మంచిపేరు ఉంది. రాప్తాడు పరిధిలోని పాముదాయిలో ఇటీవల ఒక ఊరు ఊరినే కలిపి ఓ పెద్ద కార్యక్రమం సహబంతి భోజనాలతో నిర్వహించారు. పుట్టపర్తి సత్యసాయి జిల్లాలోని... జిల్లా కేంద్రంతోపాటు బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో కూడా ఈయన ప్రభావం చూపే అవకాశం ఉంది. పలు గ్రామాల్లో ఆయన సామాజిక వర్గానికి చెందిన వారే కాకుండా అందరివాడిగా కూడా మునిరత్నంకు ఆ ప్రాంతంలో మంచిపేరు ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అనంతపురం జిల్లాతో పాటు సత్యసాయి జిల్లాలో కూడా మంచి ఓటు బ్యాంకు కలిగిన నేతగా రానున్న ఎన్నికల్లో మునిరత్నం ప్రభావం చూపే అవకాశం పుష్కలంగా కనిపిస్తుంది.

### ఓ బలమైన వ్యక్తిని చేజార్చుకుంటున్న టిడిపి

తెలుగుదేశం పార్టీలో ఈయన గతంలో చాలా క్రియాశీలకంగా పని చేశాడు. పార్టీని ఎవరు విమర్శించిన, పార్టీ ఆదేశాలు ఎవరు ధిక్కరించేలా వ్యవహరించిన ముక్కు సూటిగా వారిపట్ల వివరిస్తూ వారిని సక్రమ మార్గంలో పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాడు. అయితే అంతటి వ్యక్తిని, బలమైన ఓటు బ్యాంకు కలిగిన వ్యక్తిని తెలుగుదేశం పార్టీ చేజేతులారా చేజార్చుకుంటున్నదని తెలిసింది. ఆ పార్టీలో ఆయనకు సరైన గుర్తింపు లేదనీ పసికట్టిన అధికార వైసీపీ నేతలు ఆ పార్టీలోకి లాగేసుకుంటున్నారని తెలిసింది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు ఆయనను తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం పని చేయించుకునేందుకు ప్రణాళికలు రచించినట్టు తెలిసింది. అదే జరిగితే ఆ మూడు నియోజకవర్గాల్లోని వేలాది ఓట్లు వైసిపి ఖాతాలోకి చేరే అవకాశం ఉంది.

## రాధాస్వామి ఆశీస్సులు తీసుకున్న అమిలినేని



**కంబదూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం గుద్దిళ్ల గ్రామంలోని రాధాస్వామి ఆశ్రమాన్ని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమిలినేని బావమరిది రాజగోపాల్, తనయుడు యశ్వంత్ చౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మోరెపల్లి చౌలం మల్లికార్జున, టీడీపీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నెట్టికంటి రథోత్సవం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఉగాది ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంకాలం రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఈవో మాట్లాడుతూ తెల్లవారు జామున స్వామివారికి అభిషేకాలు, వజ్ర కిరీట ఆభరణాలు అలంకరణ ప్రత్యేకమైన పూలు అలంకరణ గావించారు. అనంతరం నలుమూలాల నుండి వేలాదిమంది భక్తాదులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. సాయంకాలం హెూమం, సంప్రోక్షణ, బలిహారణ విశేష అలంకరణ, సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత మూర్తులను కొలవు తీర్చి రథోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తాదులు హనుమాన్ హనుమాన్ అంటూ తిరువీధుల్లో రథ ఉత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వై భద్రాజి, ధర్మకర్త సుగుణమ్మ, వేద పండితులు అర్చకులు ధర్మకర్త మండలి సభ్యులు, గుడి సిబ్బంది, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగుమ్మనూరు జయరాం సోదరులు శీనప్ప, నారాయణస్వామి, గంతుల లక్ష్మన్న, హనుమన్న, దేవేంద్ర, రామన్న, కసాపురం గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తాదులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబ అభివృద్ధికి సూపర్ సిక్స్ పథకాలు

**– పేదలను సంపన్నులు చేయడమే చంద్రన్న లక్ష్యం : జెసి అస్మిత్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబ అభివృద్ధికి సూపర్ సిక్స్ పథకాలు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టింది అంటూ గణేష్ నగర్ లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి నాయకులతో కలిసి గణేష్ నగర్ లోని రంగప్ప కాలనీలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పేదలను సంపన్నులు చేయడమే మన చంద్రన్న లక్ష్యం అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి, బిజెపి, జనసేన కూటమి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు జెసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏకకాలంలో పన్ను చెల్లిస్తే ఐదు శాతం మినహాయింపు

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి మున్సిపల్ పట్టణ వాసులు 2024- 25 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ఏకకాలంలో మొత్తం చెల్లిస్తే వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం మినహాయింపు ఇవ్వడం జరుగుతుం దని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ అవకాశం ఈనెల 30వ తేదీ వరకు ఉంటుం దని పట్టణవాసులు అవకాశాన్ని సద్వినిగం చేసుకొని ఐదు శాతం పన్ను మినహాయింపు పొందాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## గుంతకల్లులో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు... గుంతకల్ డి.ఎస్.పి, .శివ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో గుంతకల్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ . రామసు బ్బయ్య , సిబ్బంది బుధవారం మోదినా బాద్‌లో ఆంధ్ర మద్యం అక్రమంగా అమ్ముతున్న బి.లక్ష్మి నారా యణ ఏ సుధా ను అరెస్ట్ చేసి 96 ఆంధ్ర మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నా రు. సి.ఐ తో పాటు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మి నారాయణ, నారాయణమూర్తిలు , కానిస్టేబుల్ అంజినే యులు పాల్గొన్నారు. ఎలెక్షన్ కోడ్ నియమాలను ఎవరూ ఉల్లంఘించరాదని... అదేవిధంగా మద్యం అక్రమంగా అమ్మడం, మాట్కా, గాంబ్లింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ హెచ్చరించారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి రంజాన్ వేడుక నిర్వహించుకోవడం అల్లాహ్ తరపు నుంచి లభించిన గొప్ప బహుమతి రంజాన్ పండుగా అని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం అంటే 30 రోజులపాటు ఉపవాసాలు, తరా బీ నమాజ్, జకాత్ దానధర్మాల నెల అని తెలిపారు. ముస్లిం లు పెద్ద సంఖ్యలో వీటిలో పాల్గొని అల్లాహ్ యొక్క కృపాను పొందుతారన్నారు. వాటిని మిగతా నెలలో కూడా కొనసాగించాలని ఆయన కోరారు. ముస్లింలు అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ లో ఎంతో కఠోర దీక్షతో ఉపవాసాలను ముగించడం అల్లాహ్ నుంచి లభించే గొప్ప బహుమతి అని ఆయన తెలిపారు. రంజాన్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. రంజాన్ పండుగకు ప్రత్యేక ప్రార్థనల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని అల్లాహ్ ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా మసీదులో ఈద్గాల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక చొరవ చూపామని అన్నారు.

## 21 నుంచి బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ఈనెల 21 నుంచి ప్రారంభిస్తున్నట్లు బ్యాడ్మింటన్ కోచ్ దినేష్ తెలిపారు. నగరంలోని మారుతీ నగర్ సమీపంలో ఉన్న గుడ్ చిల్డ్రన్ పాఠశాల వద్ద స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ2 లో కోచింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8:30 గంటల నుంచి 10 గంటల వరకు తొలి సెషన్, సాయంత్రం 4:30 నుంచి 6 గంటల వరకు రెండవ సెషన్ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాడ్మింటన్ లో రాణించి ఎందుకు ఇదో మంచి అవకాశం అని ఆయన తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 93818 20056 నెంబర్ను సంప్రదించాలన్నారు.

# పాలిసెట్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయండి..

**– సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: పాలిటెక్నిక్‌లో ప్రవేశం కోసం జిల్లాలో ఈనెల 27న పాలిసెట్ నిర్వహించనున్నారనీ, ప్రవేశ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న పాలిసెట్ కు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పోలీసు,వైద్య సిబ్బందితో లైసెన్ ఆఫీసర్ సమన్వయం చేసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. 27వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను నో ఫోన్‌జోన్‌గా ప్రకటించాలన్నారు. పరీక్ష లు జరిగే సమయంలో ఆర్టీసీ బస్సులు సమ యానికి విద్యార్థులు హాజరయ్యే విధం గా బస్సు లు నడపాలని తెలిపారు. జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించ చుచు న్నారని తెలిపారు. హిందూపురం మున్సి పాలిటీలో 8 పరీక్ష కేంద్రాల్లో, ధర్మవరంలో 9 కేంద్రాలలో, కదిరిలో 6 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 8000 మంది విద్యా ర్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, రెవెన్యూ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, పోలీసు యంత్రాంగము, పరీక్షల నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించాలని తెలిపారు.

# చంద్రబాబువి ఊసరవెల్లి రాజకీయాలు

- గతంలో మోదీని విమర్శించి ఇప్పుడు కాళ్లు పట్టుకున్నాడు
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధం
- చంద్రబాబు, ప్రతిపక్షాలకు ఇవే చివరి ఎన్నికలు
- ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే అనంత స్పష్టీకరణ
- నాగిరెడ్డిపల్లిలో కొనసాగిన 'ఇంటింటికీ వైసీపీ'



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర నారాయణ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. గతంలో వాలంటీర్లను కించపరచిన చంద్రబాబు.. ఇప్పుడు ఎన్నికల్లో లబ్దిపొందడానికి మాయమాటలు చెబుతున్నారని అన్నారు. బుధవారం సాయంత్రం నారాయణపురం పంచాయతీలోని నాగిరెడ్డిపల్లిలో 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై రూపొందించిన కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా శంకర నారాయణ మాట్లాడుతూ "ఐదేళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు. మేం ఎక్కడికి వెళ్లినా సాదరంగా ఆహ్వానిస్తూ తాము జగన్ వెంటే ఉన్నామని అంటున్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని చెబుతున్నారు. గతంలో వాలంటీర్ల వ్యవస్థను కించపరచిన చంద్రబాబు ఈ రోజు వాలంటీర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రలోభాలకు గురి చేస్తున్నారు. చంద్రబాబు తీరును ప్రజలంతా గమనిస్తున్నారు. 1వ తేదీన ఇంటి వద్దకే అందాల్సిన పింఛన్‌ను అడ్డుకున్న ఘనత చంద్రబాబుదని ప్రజలే అంటున్నారు. గతంలో వాలంటీర్ల అంతు చూస్తామని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. ఊసరవెల్లి కూడా మార్చలేని రంగులను చంద్రబాబు మారుస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా వైసీపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తాం" అని తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "2019లో అధికారం కోల్పోయాక చంద్రబాబు, టీడీపీ నాయకులు ప్రజలకు దూరంగా ఉన్నారు. కోవిడ్ సమయంలో ఎక్కడా కన్పించలేదు. ఈ రోజు ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని అవాకులు చవాకులు పేలుతున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వాలంటీర్లు ఇళ్లకు వెళ్లి తలుపు తడుతున్నారని చెప్పిన చంద్రబాబు.. ఈ రోజు వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని కల్లిబొల్లి మాటలు చెబుతున్నారు. మొన్నటి వరకు వాలంటీర్లను తిట్టి ఈ రోజు ఎన్నికల్లో లబ్ది కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు వాలంటీర్లకు ముందుగా క్షమాపణ చెప్పాలి. వాలంటీర్లను చూస్తే గుర్తుకు వచ్చేది జగనే. ఊసరవెల్లి రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు. గతంలో టీడీపీకి వచ్చిన సీట్లు కూడా ఈసారి రావు" అని ఎమ్మెల్యే అనంత స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, బీసీ విభాగం రీజనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు శివరాం రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అలమూరు శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ రమణారెడ్డి, వైసీపీ మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షురాళ్లు శ్రీదేవి, కృష్ణవేణి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, వైసీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణు, కార్పొరేటర్లు శ్రీనివాసులు, మునిశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుళ్లాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కనగానపల్లి మండలంలో ఖాళీ అవుతున్న వైసీపీ

**– మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చేరికలు...**



రామగిరి మేజర్ న్యూస్: కనగానిపల్లి మండలంలో వైసీపీ ఖాళీ అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయ కులు టీడీపీ వైపు చూస్తున్నారని ఆమె అన్నారు. తాజాగా కనగానపల్లి మండలం నెమలివరం గ్రామం నుంచి కురుబ మల్లెల నారాయణప్ప, కురుబ మల్లెల నాగ భూషణ, కురుబ బిల్లే నరసింహులు, కురుబ బిల్లే లక్ష్మీ, కురుబ బిల్లే నారాయణస్వామి, కురుబ బిల్లే నారన్న తదితర వైసీపీ నాయకులు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె నాయకులందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గతంలో జరిగిన తప్పిదాలకు తావివ్వోద్దని సూచించారు. పార్టీలోకి చేరిన నాయకులు సైతం గతంలో ఎప్పుడు లేని విధంగా టిడిపికి ఓట్లు వేయిస్తామన్నారు. పార్టీలోకి చేరిన వారిని పరిటాల శ్రీరామ్ అభినందించారు.

# వైసీపీ నాయకుల అరాచకాలు మితిమీరిపోతున్నాయి

**– దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి**
**– పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



గోరంట్ల, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గౌనివారిపల్లి గ్రామం నందు ఉగాది పర్వదినం సందర్భంగా ఉత్సవాలు జరుగుతుండగా గ్రామస్తులు గొడవ పడుతుండడంతో గొడవ వద్దు అని సర్ది చెపుబోతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు లక్ష్మీనరసప్ప, రాఘవేంద్ర, భాష తదితరులు చెబుతుండగా వైసిపి నాయకులు కావాలనే కుట్రపూరితతో రాత్రి తెదేపా సానుభూతిపరుడైన లక్ష్మీ నరసప్ప ఇంటికి 9గంటలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు లక్ష్మీ నరసప్ప ఇంటికి వెళ్లి కులం పేరుతో దూషించి దాడిచేయగా తలకు తీవ్రమైన గాయం తగిలింది. వెంటనే గోరంట్ల ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పెనుకొండ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అక్కడికి వెళ్లి లక్ష్మీనరసప్పను పరామర్శించి దైర్యంగా ఉండు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు ఆగడాలు రోజు రోజుకి మితి మీరిపోతున్నాయని వెంటనే స్థానిక పోలీసులు చర్యలు తీసుకొని దాడి చేసిన వారిని శిక్షించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ శివ శంకర్, గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో అధికారులదే కీలకపాత్ర : రిటర్నింగ్ ఆఫీసర్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఎన్నికలు విజయవంతం కావాలి అంటే అధికారులదే కీలక పాత్ర అవుతుందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలా లైన ధర్మవరం అర్బన్, రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన పిఓలకు, ఏపీఓలకు ఎన్నికల విధులలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయోగాత్మకంగా ఓటు వేసే విధానాన్ని రిటర్నింగ్ ఆఫీసర్ తో పాటు శిక్షకులు ప్రదర్శించారు. అదేవిధంగా ఎన్నికల విధులలో గల అనుమానాలకు కూడా వారు నివృత్తి చేశారు. ఇందుకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. పుస్తకాలపై చక్కటి అవగాహన కల్పించుకొని, ఎన్నికల రోజున తమ విధులను బాధ్యతతో నిర్వర్తించాలని వారు ఆదేశించారు. ప్రొసిడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు చేయాల్సిన విధులను వారు వివరించారు. ప్రతి ఒక్క అధికారి ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. అదేవిధంగా శిక్షకులు రాంప్రసాద్ శ్రీనివాసులు హేమంత్ లు ఎన్నికల విధివిధానాలు, ఈవీఎంలు వాడే విధానాన్ని వారు తెలియజేస్తూ, మరిన్ని వివరాలను ప్రొజెక్టర్ ద్వారా కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు దసలవారీగా 4 మండలాల వారికి ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం వారు చేపట్టే చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, తహశీల్దార్ రమేష్, ఉప ఎన్నికల అధికారి షణ్ముఖ యాదవ్, ఏవోలు, పిఓలు పాల్గొన్నారు.

# వైసీపీ వీడి 50కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం మండ్లీ గ్రామం, ముద్దపుకుంట, రూకలపల్లి, కొల్లకుంట గ్రామాల నుండి సుమారు 50 వైసీపీ కుటుంబాలు, మరియు యువత వైకాపా చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నచ్చక, ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రజలకు భవిష్యత్ బావుండాలి అంటే చంద్రబాబు నాయుడే మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలానే ఉద్దేశ్యంతో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సవితమ్మ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే మండల పరిధిలోని జూలకుంట పంచాయతీ నుండి వైసిపి వీడి 12 కుటుంబాలు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశంపార్టీ లోకి చేరారు. సవితమ్మ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. పార్టీలోకి చేరిన వారు నాగరాజు, హనుమంత రాయుడు, నరసింహ మూర్తి, ఆర్ రంగప్ప, జి హనుమంత రాయుడు, బి నాగభూషన, డి బాబ్ జాన్, సంజీవప్ప, కెబి రమేష్, నడింపల్లి హనుమంత రాయుడు, ఎన్ సంజీవప్ప, జి తిప్పారాజు తదితర వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లోకి చేరారు.

# బాబు సూపర్ సిక్స్ హామీలపై ప్రచారం..



ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు ఓబుల దేవర చెరువు మండలం కొండ కమర్ల గ్రామపం చాయతీ బూత్ నెంబర్ 172 లో బుధవారం టిడిపి నాయకులు బాబు సూపర్ సిక్స్ హామీలపై ప్రచారం నిర్వహిం చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుంబానికి మంచి జరుగుతుందని నాయకులు వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సైకిల్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. బాబు తోనే భవిష్యత్తు గ్యారంటీ బాబుతోనే రాష్ట్రానికి భరోసా అని చెప్పి ప్రజలందరికీ వివరిం చారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, బాలకృష్ణారెడ్డి, బూత్ కన్వీనర్లు పొగాకు షానవాజ్, గండికోట ఇర్షద్, ధర్మవరం బషీర్, కొలిమి షామీర్ ఖాన్, హబీబుల్లా, మల్లెల గంగులప్ప, మల్లెల వెంకట్, నారాయణ, నాగేంద్ర, ఈశ్వరయ్య, గండికోట శ్రీనివాసులు, కొలిమి మాబుఖాన్, నాగభూ షణ, గండికోట శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ వీడి 26కుటుంబాలు టిడిపిలోకి చేరిక

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : వైసీపీ పార్టీ వీడి సోమందేపల్లి మండలం కేతగానిచెరువు పంచాయతీ నుండి 26 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి బుధవారం చేరాఉ. కేతగాని చెరువు గ్రామం మరియు సుద్దకుంటపల్లి గ్రామం నుండి 26 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీల ోకి చేరారు. సవితమ్మ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# బీసీల పేరుతో డ్రామాలు ఆడుతున్న తెదేపా



గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ బీసీల పేరుతో డ్రామాలు అడుతుందని, కానీ తెదేపా మూలంగా బీసీలకు ఒరిగింది ఏమిలేదని బీసీల్లో అనేక కులాలు ఉంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కేవలం మూడు నాలుగు కులాలకు మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తూ మిగిలిన బిసి కులాలను చంద్రబాబు అనగతొక్కుతున్నారని ఇందుకు నిలవెత్తు నిదర్శం వడ్డెర కులమే అంటూ సామాజిక ఉద్యమ నేత న్యాయవాది ఎస్ ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీ అంటూ సంకలు గుద్దుకునే చంద్రబాబు రాష్ట్రంలో ఉన్న 143 బీసీ కులాల్లో ఎన్ని కులాలకు చట్టసభల్లో అవకాశం కల్పించావో బహిరంగ చర్చకు రావాలంటూ ఎస్ఆర్ ఆంజనేయులు విరుచుకుపడ్డారు. చంద్రబాబుకు నిజంగా బిసిలపై ప్రేమ ఉంటే ఇంత వరకు చట్టసభల్లో అడుగుపెట్టని వడ్డెర కులాన్ని కానీ ఇతర కులస్తులను కానీ తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే ఎంపీ టికెటట్లు ఎందుకు ఇవ్వలేదని అత్యధిక సంఖ్యలో ఉన్న వడ్డెర కులానికి కానీ ఇతర చట్టసభల్లో అడుగుపెట్టని బిసిలకు సీట్లు ఇచ్చావా అంటూ ఎస్ ఆర్ ఆంజనేయులు ప్రశ్నించారు. కేవలం ప్రతి ఎన్నికల్లోను బిసిల జపం చేసి బిసిలకు వెన్నుపోటు పొడుతుంది తెలుగుదేశం పార్టీ కదా అంటూ ఆయన ధ్వజమెత్తారు. బిసిలకు కల్లబొల్లి మాటలు చెప్పి బిసిల ఓట్లు దండుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బిసిల జపం చేస్తూ రాబోయే ఎన్నికల్లో తమ పబ్బం గడుపుకోవడానికి చేస్తున్నట్లు ఎస్ ఆర్ ఆంజనేయులు విమర్శించారు.

# 15న కళ్యాణదుర్గంలో ఉద్యోగమేళా..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని మహిళలకు ప్రత్యేకంగా ఈనెల 15న కళ్యాణదుర్గం లో ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్టు ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. మొబైల్ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా ఉంటుందని ఆయన తెలిపారు. పదవ తరగతి పాస్ అయి డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. అభ్యర్థులు 18 నుంచి 26 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పక 43 నుంచి 65 కేజీల బరువు ఉండాలన్నారు. తప్పనిసరిగా 145 సెంటీమీటర్లు పైబడి ఉండాలన్నారు. ఎంపికైన వారికి కోలార్ లోని నర్సాపూర్ ఇండస్ట్రియల్ ఏరియా లో ఉద్యోగాలు అందించడం జరుగుతుందన్నారు. వారికి ప్రొడక్షన్ ఆపరేటర్స్, టెక్నికల్ ఆపరేటర్స్ విభాగాలలో ఉద్యోగాలు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలసరి లిజీతము రూ.18,715 ం పిఎఫ్, ఈ ఎస్ ఐ ం %=ం%. 1,000, అటెండెన్స్ బోనస్ అందించడం జరుగుతుందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో లి15.04.2024వ తేదీన హాజరుకావలెను అని తెలిపారు. మరిన్ని వివరములకు లి9513822234 నెంబర్కు సంప్రదించాలన్నారు. కావున నిరుద్యోగ మహిళలు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

# 20 కుటుంబాలు వైసీపీలో చేరిక

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని నందలపాడు చెందిన శాషు, మహమ్మద్ వలి తో పాటు మరో 19 కుటుంబాలు టిడిపిని వీడి బుధవారం వైసిపిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో చేరారు. వైసీపీలో చేరిన అనంతరంకార్యకర్తలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలిపే లక్ష్యంగా వైసీపీ గెలుపు కోసం ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



# గర్భవతులు జాగ్రత్తలు పాటించాలి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల పిల్లలు, వృద్ధులు, అతి ముఖ్య ముగా గర్భవతులు జాగ్రత్త వహించాలని వైద్యాధికారి డాక్టర్ కమల్ రోహిత్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహిం చిన ప్రధానమంత్రి సురక్షిత మాతృ వందన అభియాన్ కార్యక్రమం నందు పాల్గొంటు ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా వాతావరణం లో వచ్చే మార్పుల వలన కలిగే ఆరోగ్య సమస్యలలో ఎండాకాలంలో కలిగే వడదెబ్బ అతి ప్రమాదకరమైనదని పిల్లలు, వృద్ధులు గర్భవతులు ఈ వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇతర ఆరోగ్య సూచన అంశాలైన రక్తహీనత, పోషక విలువల ఆహార లభ్యత, వినియోగం, హై రిస్క్ లక్షణాలు గుర్తింపు, వ్యాధులపై ఆరోగ్య విద్య, అవగాహన కల్పించి హాజరైన 49 మంది గర్భవతులలో 20 మందిని ప్రమాద సంకేత గర్భవతులుగా గుర్తించి ప్రత్యేక చికిత్స, స్కానింగ్, రెఫరల్ సేవలు, అందరికీ ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంనకు హాజరైన గర్భవతులు , వారి సహాయకులకు రోటరీ క్లబ్ దాతలు నాగేళ్ల రంజిత్ కుటుం బ సభ్యులు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఆరోగ్య, ఆశ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# పేకాట కేంద్రంపై పోలీసుల దాడి

**- రూ. 31550 నగదు, 6 చరవాణీలు స్వాధీనం**

**- 8 మంది జూదరులు అరెస్ట్**

మడకశిర మేజర్ న్యూస్ : నియోజక వర్గం పరిధిలోని అమరాపురం మండలం కు సరిహద్దు గ్రామలో జరుగుతున్న పేకాట కేంద్రంపై పోలీసులు మెరుపు దాడి చేసి నగదు తో పాటు పలు వురిని అదుపులోకి తీసుకు న్నారు. పేకాట కేంద్రంపై దాడికి సం బందించి అమ రాపురం ఎస్ఐ జనార్ధన్ నాయుడు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండల పరిధిలోని వలస అగ్రహారం గ్రామ పోలి మేరలో బుధవా రం పేకాట జరుగుతున్నట్టు పక్కా సమా చారం అందింద న్నారు. ఈనే పత్యంలోనే సిబ్బందితో కూడి పేకాట కేంద్రంపై మెరుపు దాడి చేసామ న్నారు. ఈ దాడిలో 8 మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ31550 ల నగదును, 6 చరవాణీలను, 52 పేక ముక్కలను స్వాధీ నం చేసుకుని కేసు నమోదు చేసామన్నారు.



# నేడు మండలంలో ఎమ్మెల్యే దుద్దుకుంట తనయుడు కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని జేకేపల్లి గ్రామ పంచా యతీ పరిధిలోని కందుకూరు పల్లి, తనకంటివారి పల్లి, హరిపురం గ్రామాలలో నేడు( గురువారం) పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిం టికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలతో పాటు, సంక్షేమ పథకాలుపై వివరిస్తారన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ జన్మదిన వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ జన్మదిన వేడుకలను హిందూపురం పట్టణ బిజెపి అధ్యక్షులు కరణం నాగేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కేకును కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాగేష్ బాబు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు శేఖర్ చాలా సౌమ్యుడు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లి కో కంవనర్ వెంకట శివప్ప, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్ ,ఉదయ్ ,మణికంట పట్టణ ఉపాధ్యక్షులు రవి ,పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జయక్రిష్ణ , ఫక్రుద్దిన్, చింత బాబు, బాబన్న వినొద్ తదీతదరులు పాల్గొన్నారు.



# కూటమిల పార్టీయే రాజ్యాధికారం చేపట్టబోతోంది..

## - మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్ : ప్రస్తుతం జరుగబోనున్న శాసనసభ ఎన్నికల పోరులో ప్రజాల బలం వున్న కూటమీ ల పార్టీనే రాజ్యాధికారం చేపట్టబోతోందని మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆశాబావం వ్యక్తం చేశారు.బుధవారం పట్టణంలోని పెనుగొండ రోడ్డులో ఉంటున్న పార్టీ కార్యాలయంలో వైకాపాకు చెందిన పలువురు ఈరన్న సమక్షంలో టిడిపి కండు వాను కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పొత్తుల పార్టీ రాజ్యా ధికారం చేపట్టడం ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు పదవి బాధ్యతలను చేపట్ట డాన్ని ఎవరు అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశా రు. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడమే కాకుండా అర్హు లైన ప్రతి ఒక్కరికి శాశ్వత సంక్షేమ పథకాలు అందు తాయన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు మెండుగా కల్పించివ లస నివారణ చేపట్టి రాష్ట్రం లోనే ఉపాధి అవకాశాలు కల్పించి యువతకు బంగారు భవిష్యత్తు అందించబో తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నగర పంచాయి తి పరిధిలోని మాళేరొప్పంకు చెందిన వైకాపా యువనేత లు రమేష్, నవీన్, మహేష్, రమేష్ తదితరులు వైకాపా ను వీడి టిడిపి లోకి చేరారు. వీరి రాకను పురష్కరిం చుకొని మాజీ ఎమ్మెల్యే ఈరన్న, సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తు పార్టీ కండువా వేసి స్వాగతించారు. పార్టీ పరాయించి వచ్చిన యువ నేతలు మాట్లాడుతూ వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం హయాం లో మడకశిర నియోజక వర్గంలో పనులు పడకేసిన విషయం జగమెరిగిన సత్యం అన్నారు. జగన్ పాలనంతా దాచుకున్నది దోచుకున్నది తప్ప వైయస్సార్సీపి ప్రభు త్వంలో పెద్దగా అభివృద్ధి ఏమి చెందలేని గుర్తించిరాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్ర బాబునాయుడు తోనే సాధ్య మని, బావించామని ముమ్మ ముందు తెలుగుదేశం పార్టీ విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీలో అరుణ ఆదినారాయణ, బొజ్జప్ప ,చంద్రకచర్ల దేవల నాయక్, శివ రుద్రప్ప, ఈశ్వర్ సాగర్ ,జనసేన మడకశిర మండలం అధ్యక్షుడు శివాజీ, తరుణ్ ,నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

**- డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్**

**- తాడిపత్రిలోని మున్సిపల్ ఆడిటోరియం నుంచి పుట్లూరు రోడ్డు సర్కిల్ వరకు బైక్ ర్యాలీ , పోలీసు కవాతు నిర్వహణ**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి పిలుపునిచ్చారు. బుధవారం తాడిపత్రి పట్టణంలోని అశోక్ పిల్లర్ సర్కిల్ లో ఉన్న మున్సిపల్ ఆడిటోరియం నుంచి పుట్లూరు సర్కిల్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ, పోలీసు కవాతు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిష నర్ మేఘ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వచ్చిందని, ప్రజలందరూ ఓటు వేయాల న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జడ్పి సీఈవో, నగరపాలక సంస్థ కమిషనర్, తదితరులు మున్సిపల్ ఆడిటోరియం నుంచి పుట్లూరు సర్కిల్ వరకు పోలీస్ కవాతు నిర్వహించ గా, ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడం జరిగింది. అంతకుముందు జిల్లా కలెక్టర్ తాడిపత్రి మండల కేంద్రంలోని కడప రోడ్ లో ఉన్న శివాలయం వద్దనున్న చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్.ఎస్.టి టీమ్లకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అవగాహన లేని ఎఫ్ఎస్టి టీం ప్రైమ్ మెంబర్ కిరణ్ కుమార్ రెడ్డికి షోకేస్ నోటీస్ ఇవ్వాలన్నారు. ఎఫ్.ఎస్.టి టీమ్లలో ని ప్రతి ఒక్కరికి తమ విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాల న్నారు. అనంతరం సాధారణ ఎన్నికలలో భాగంగా తాడిపత్రి పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ పూర్తిస్థాయిలో బ్యారికేడింగ్ చేయించాలని, మూడంచల బందోబస్తు ఏర్పాటు చేయాల న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్నికల మెటీరియల్ ను పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని ఆర్ఓ, డిఎస్పీలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తదనంతరం జిల్లా కలెక్టర్ తాడిపత్రి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్ నుంచి నిత్యం మానిటరింగ్ పకడ్బందీగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి, డిఎస్పి గంగయ్య, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బైకు ర్యాలీలో గాయపడిన కార్యకర్తకు జడ్పిటిసి ఆర్థిక సహాయం

అగళి మేజర్ న్యూస్: నాలుగు రోజుల క్రితం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలకప్పకు మద్దతుగా 5 వేల మందితో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడంతో అగళీ మండలం రామన పల్లి గ్రామ కార్యకర్త బాలకృష్ణ కు గంగుల వాయి పాల్యం సమీపాన బైకు అదుపుతప్పి తలకు దెబ్బ తగిలి తీవ్ర గాయాలు కావడంతో స్పృహ తప్పి కోమలోకి వెళ్ళాడు. ఈ విషయం తెలుసుకున్న రొల్ల జడ్పిటిసి అనంతరాజు, మడకశిర ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం బెంగళూరు నిమాన్స్ ఆసుపత్రికి తరలిం చారు. వైకాపా కార్యకర్త బాలకృష్ణ వైద్య సేవల ఖర్చు నిమిత్తం తన వంతు సహాయంగా రొల్ల జడ్పిటిసి అనంతరాజు 50 వేల రూపాయ లు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ దాల్ మిల్ వై.ఎన్.రవిశేఖర్ రెడ్డి కూడా తన వంతు సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఫోన్ పే ద్వారా అందించారు. అదేవిధంగా సి కొడిగేపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగం సభ్యుడు సురేష్ రెడ్డి కూడా తన వంతు సహాయంగా 10,వే ల రూపాయలను ఫోన్ పే ద్వారా పంపించారు. వీరందరూ వైయస్సార్ కార్యకర్త బాలకృష్ణ సంపూర్ణ ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.



# కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలి : సంయుక్త కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలని బ్యాంకర్లకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాస్థాయి రివ్యూ కమిటీ,డిసిసి సమావేశం బుధ వారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి అణగారిన వర్గాల సంక్షేమాన్ని అభివృద్ధిలో పెట్టుకుని యాక్షన్ ప్లాన్ నివేదికలు సిద్ధం చేసుకోవా లని జిల్లా సంయుక్త కలెక్టర్ బ్యాంకర్లకు సూచిం చారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు ప్రకారము వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పంపిణీ చేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి సంక్షేమంపై అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని తెలి పారు. ఏకారణం చేతనైనా రుణాలు ఇవ్వకున్నా దరఖాస్తుల తిరస్కరించినా సంబంధిత నివేదికను తనకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రమణ కుమార్, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, యూని యన్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, కెనరా బ్యాంకు ప్రతినిధి కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఆర్డిఏ పిడి నరసయ్య, మెప్మా పీడీ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి శుభ దాస్, ఆర్టికల్చర్ అధికారి పద్మావతమ్మ, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ అధికారి చాంద్ భాషా, జోలి చేనేత శాఖాధికారి రమేష్ బాబు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# నేతన్నలు వైసీపీకి మద్దతుగా నిలవాలి : ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : చేనేత రంగానికి గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు నేతన్నలు అండగా నిలవాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ కోరారు. గురువారం దుర్గా నగర్ లో ఆమె పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీను గెలిపించాలన్నారు. రూ.24వేలు నేతన్న నేస్తంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. అబద్ధపు హామీలతో వస్తున్న చంద్రబాబు కు గట్టి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు యూటర్న్ తీసుకొని రూ.10వేలు జీతం ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు రద్దు చేసే ఆలోచన టీడీపీ చేస్తోందని నిలకడలేని రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. గ్రామం లోని చేనేత రంగానికి చెందిన డీ.సీ ఈశ్వరయ్య, నారాయణ స్వామి, రంగ నాయకులు, యూ.డీ కుళ్ళాయప్ప, ఎల్ ఐసీ మహమ్మద్, మంచాల అశ్వర్థ తదితరుల ఇళ్ళకు వెళ్ళి మద్దతు కూడగట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నారాయణ రెడ్డి, వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, వేణు, లక్ష్మి రెడ్డి, అబ్దుల్, ఆది నారాయణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు బ్రహ్మరథం

- ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి
- నీ వెంటే మేము అంటున్న గ్రామీణ ప్రజానీకం..

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కదిరి తెలుగు దేశం, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మరిం త దూకుడుగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగి స్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని తలుపు ల మండల పరిధిలో అన్ని పంచాయతీలు అన్ని గ్రామాలను సందర్శించి.. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఇంటిం ట ప్రచార కార్యక్ర మంతో హెూరెత్తిం చారు. బుధవారం గాండ్లపెంట మండలం లోని సోమయాజుల పల్లి పంచాయతీలో లోని సోమయాజులపల్లి, ఎనుముల వారిపల్లి, కత్తివారి పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు రాగా మహిళలు హారతులు పట్టి స్వాగతించగా... నాయకులు కార్యకర్తలు పూలమా లలు వేసి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను కోరారు. మీకో సమే. మీఅభి వృద్ధి...మీ సంక్షేమమే తన ధ్యేయంగా భావించి సేవ చేస్తానంటూ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. సందర్భంగా నే గ్రామాలలో నెలకొన్న సమస్యలను సైతం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట దృష్టికి తీసుకువ చ్చారు. ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే అభ్యర్థి అన్ని సమస్యలను పరిష్కరి స్తామని అందుకే తెలుగుదేశం



ప్రభుత్వా న్ని అధికారంలోకి తెచ్చుకుందాం అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థికి సేతం గ్రామాల ప్రజలు మీ వెంటే మేము అంటూ ఎమ్మెల్యే అభ్యర్థికి సైతం గ్రామాల ప్రజలు మీ వెంటే మేము ఉంటామని టిడిపి గెలుపునకు కృషి చేస్తామని వారు పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం కొండ య్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### – గ్రామాల్లో పర్యటించిన జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్:గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం అంటూ పెద్దపప్పూరు మండల పరిధిలోని సింగనగుట్ట పల్లి గ్రామంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి బుధవారం పర్యటించారు. సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటిస్తూ ప్రజల యోగ్యమని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్న, గ్రామాలు అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని గెలిపించాలని



ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జెసి అభిమానులు, గ్రామ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


## జిల్లాలోని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు..

- త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్‌ను ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి..
- సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష – జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ముస్లింలకు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని... సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమన్నారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం.. ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు..

### – జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించి భక్తి ప్రపత్తులతో రంజాన్ పండుగ జరుపుకుంటు న్నవేళ ,ముస్లిం లందరికి ఈద్ ముబారక్. రంజాన్ పండుగను అందరూ సోదర భావముతో ఈ రంజాన్ వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు



## వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. సాయంత్రం నెలవంక కనిపించిన తర్వాత ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టిత అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లింలంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాహ్ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక తారతమ్యం లేకుండా దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని గుర్తు చేశారు. అలాగే ప్రతి ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరిసి బంధు, మిత్రులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త వైసిపి అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆకాంక్షించారు.

# ముస్లిం లకు రంజాన్ శుభాకాంక్షలు

## ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. బుధవారం సాయంత్రం నెలవంక కనిపించిన తర్వాత ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టిత అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లింలంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాహ్ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ.. బీద, ధనిక తారతమ్యం లేకుండా దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని గుర్తు చేశారు. అలాగే ప్రతి ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరిసి బంధు, మిత్రులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆకాంక్షించారు.

# పట్టణవాలంటీర్లు రాజీనామా

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

పట్టణానికి చెందిన మూడో సచివాలయం పరిధిలోని 23 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. బుధవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో అమృత్ రాజ్ కు అందజేశారు. ప్రభుత్వం అందించే కేవలం రూ.5వేలు గౌరవ వేతనంతో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేశామని గుర్తు చేశారు. రాజకీయ కారణాలతో వాలంటీర్లను వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు పింఛన్లు అందించకుండా కేంద్ర ఎన్నికల సంఘం నిలువరించడం సరైన విధానం కాదన్నారు. ఇలాంటి చర్యలతో తాము ఎంతగానో ఆవేదన వ్యక్తం చేస్తూ తమ కొలువులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచి, వైకాపా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు.

**రాకెట్ల వాలంటీర్లు రాజీనామా :** మండలానికి చెందిన రాకెట్ల సచివాలయం పరిధిలోని 18 మందు వాలంటీర్లు కొలువులకు రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను ఉరవకొండ ఎంపీడీవో అమృత్ రాజ్ కు అందజేశారు.



# సోమలాపురం గ్రామ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మైనింగ్ లోడింగ్, అన్లోడింగ్ పనులను వెంటనే అరికట్టాలి



డి హిరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలోని రైతులు, ప్రజలు మరియు విద్యార్థుల ఆహ్వానం మేరకు రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులైన గౌని ప్రతాపరెడ్డి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. సోమలాపురం గ్రామానికి 800 మీటర్ల దూరంలో ఉన్న రైల్వే స్టేషన్ కు ఆనుకొని ఉన్న రైల్వే భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రతినిత్యం మైనింగ్ లోడింగ్ మరియు అన్లోడింగ్ జరుగుతుండడం వల్ల ఏర్పడే దుమ్ము దూళి చుట్టుపక్కల వందల ఎకరాలకు విస్తరించి వ్యవసాయ భూములు సాగుకు పనికిరాకుండా పోతున్నాయని రైతులు వాపోయారు. రైల్వే స్టేషన్ కు దగ్గర్లో ఉన్న హై స్కూలు, రైల్వే స్టేషన్ పరిసరాల్లో కూడా పెద్ద ఎత్తున దుమ్ము దూళి పేరుకుపోవడం వల్ల రైతులకు, విద్యార్థులకు మరియు ప్రయాణికులకు ఇబ్బందిగా మారి అనారోగ్యానికి గురవుతున్నారు. అంతు చిక్కని ఆరోగ్య సమస్యలతో చాలామంది ప్రజలు, రైతులు మరియు విద్యార్థులు విలవిల్లాడుతున్నారు. కావున రాయదుర్గం రైతు రక్షణ వేదిక తరపున ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా జరగుతున్న మైనింగ్ లోడింగ్ అన్లోడింగ్ పనులు జరగకుండా చూడాలని సోమలాపురం గ్రామస్తులు, రైతులు ముక్తకంఠంతో రైతు రక్షణ వేదిక గౌని ప్రతాపరెడ్డికి విన్నవించుకోవడమైనది. అంతేకాకుండా ఈ మైనింగ్ లోడింగ్ అన్లోడింగ్ వల్ల రైతులు వారి పొలాలకు వెళ్లే దారి కూడా అస్తవ్యస్తంగా మారిపోయిందని వాపోయారు. దీనిపై స్పందించిన రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థపకులు గౌని ప్రతాపరెడ్డి సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకో వెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొండీ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ సురేష్, న్యాయవాది గంగాధరయ్య స్వామి, నాగిరెడ్డి, మేఘనాత్ రెడ్డి, రాజశేఖర్తో పాటుగా వంద మంది పైగా రైతన్నలు, విద్యార్థులు యువత పాల్గొన్నారు.

# విస్తృతంగా ప్రచారం చేపట్టిన తెలుగు తమ్ముళ్లు

## కాలువ గెలుపునకు కదం తొక్కిన మండల టిడిపి బృందం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను, రాష్ట్ర అభివృద్ధిలో గత 20సంవత్సరాలు వెనక్కి నెట్టేసిన రాష్ట్ర రాక్షసి పాలన పోవాలని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు స్వస్తి పలకాలని ప్రచారంలో కన్వీనర్ ప్రజలకు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో విద్యార్థులకు మహిళలకు ప్రభుత్వ ఉద్యోగులకు నిరుపేద కుటుంబాల సంబంధించిన వ్యక్తులకు లాభం చేకూర్చాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కన్వీనర్ హనుమంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాలని,త్వరలో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో గత ఐదు సంవత్సరాల నుండి అభివృద్ధి నోచుకోకుండా ఉండే ప్రభుత్వానికి స్వస్తి పలికి తెలుగుదేశం కూటమి అభ్యర్థి అయిన కాలువ శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓబులాపురం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రతి ఇంటికి తెలుగుదేశం మేనిఫెస్టోను ప్రజలకు అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాదలూరు మోహన్ రెడ్డి, శ్రీ రాములు తాయప్ప, వెంకటేశులు, మాకసి వెంకటేశులు, ఓబులాపురం బసవరాజ్, పులకుర్తి మంజు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో వాలంటీర్లను ఉపయోగించుకొని బెటర్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తాం



## వాలంటీర్లు రాజీనామా చేయొద్దు : మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రిలో వాలంటీర్లను ఉపయోగించుకొని బెటర్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తాం అని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజల కోసం చేసే సేవలను వైసిపి ప్రభుత్వం కార్యకర్తలుగా భావించిందన్నారు. భావించిన తీరు ఆయన తీవ్రంగా ఖండించారు.వాలంటీర్లు ఎవరు రాజీనామా చేయొద్దన్నారు.ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే చంద్రబాబు నాయుడు వాలంటీర్లతో బెటర్ అడ్మినిస్ట్రేషన్ తీసుకొస్తానని చెప్పడం , అలాగే 10 వేల వాలంటీర్లకు ప్రకటించడం వాలంటీర్ల గుర్తు చేశారు.ప్రతి ఒక్క సమస్యను మా దృష్టికి తెచ్చిన వెంటనే మీ సహకారంతో సమస్య పరిష్కారం కోసం ముందుంటామని హామీ ఇచ్చారు.పట్టణంలో చెత్త, మురుగునీటి కాలువలు, మంచినీటి సమస్యల పై వాలంటీర్లు ఇచ్చే 50 కుటుంబాల సమస్యలకు 24 గంటల్లో సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1985లో కరణం పద్ధతి తొలగించారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎన్.టి.రామారావు పరిపాలనలో తాసిల్దార్ పద్ధతిని విభజించి ఎమ్మార్వో పరిపాలన పద్ధతిని ప్రవేశపెట్టారన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ పద్ధతి ఒకే చోట ఉండడంతో కష్టంగా ఉండేదని నెమ్మదిగా ప్రతి మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సులువుగా సమస్య పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్, ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేశారన్నారు.

అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం జగన్ పరిపాలనలో ప్రారంభించిన సచివాలయాలు తో వాలంటీర్ వ్యవస్థ ప్రజల సమస్యల పరిష్కరించడం కోసం మరింత సులువు పద్ధతిగా మారింది అన్నారు. అందువల్ల ప్రజల కోసం సేవ చేసే వాలంటీర్లను తొలగించే సమస్య లేదని, ఎవరు రాజీనామా చేయొద్దని అన్నారు. ప్రజా సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సచివాలయాలు పద్ధతి, వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తామని తెలిపారు.



## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలపై నమోదు అయిన కేసు కొట్టివేత..

మడకశిర మేజర్ న్యూస్ : గడిచిన 6 సంవత్సరాల క్రితం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతల పైన నమోదు అయిన కేసు బుధవారం మడకశిర కోర్టులో విచార ణకు వచ్చిన తరుణం లో కేసు పూర్వాపరాలను పరిశీ లించిన జడ్జి కేసు కొట్టివేసా రని న్యాయవాది లోకేష్ తెలిపారు. విద్యార్థి సంఘం నేతలపై నమోదు అయిన కేసు కోర్టులో విచారణ అనంతరం కేసు కొట్టి వేయడం ధర్మ దేవతకు న్యాయం చేకూరిందని సిపిఐ తాలుకా ఇంచార్జి పవిత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని 2019 ఆగస్టు 7వ తేదీ జూనియర్ కళాశాల విద్యార్థులతో కూడి మడకశిర పట్టణంలో శాంతి యుతంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేసార న్నారు. కాగా అప్పట్లో ఈ ప్రాంత ఎస్ ఐ గా విదుల్లో వున్న శరత్ చంద్ర విద్యార్థి నాయకులపైన అక్రమంగా కేసులు బనాయించారని తెలిపింది. ఆ కేసుకు సంబంధించి దాదాపు 6 సంవత్స రాలుగా న్యాయం కోసం కోర్టును విద్యార్థి సంఘం ఆశ్రయించారని పేర్కొన్నారు. బుధవారం మడకశిర కోర్టుకు ఈ కేసుకు సంబంధించి విచారణకు వచ్చిందని తెలి పారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన మడకశిర శ్రీ గౌరవ జడ్జ్ కేసు కొట్టి వేయ డం జరిగిందని బాధితుల తరుపున వకాలతు పుచ్చు కున్న న్యాయవాది లోకేష్ తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి..

### – ఉరవకొండ కాంగ్రెస్ అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి..



కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవు తుందని ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి లోని గుటుకూరు, కమ్మూరు గ్రామాలలో బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ హామీలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవ రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని.. ప్రత్యేక హోదా పోలవరం నిర్మాణం.. అనేక సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వైయస్సార్ కుమార్తె షర్మిల నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీని ఆదరించి తనను ఆశీర్వదించాలని మధుసూదన్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిఖిల్ రెడ్డి, అవినాష్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ రమణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం. మురళి, జిల్లాకిసాన్ సెల్ అమర్నాథ్ , జిల్లా కిసాన్ సెల్ ప్రచార కార్యదర్శి సోనీ సోము, కిసాన్ సెల్ జిల్లా సెక్రెటరీ, ఓబులేసు, మైనార్టీ సెల్ అభి, అరవకూరు నాగేష్, కాంగ్రెస్ మండల కన్వీనర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేద్దాం కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం..

### – జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జనసేన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసే అనంతపురం పార్లమెంట్ అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు కార్యకర్తలు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని కాయగూరల లక్ష్మీపతి పేర్కొన్నారు.



# నేడు అంతర్జాతీయ పార్కిన్సన్స్ వ్యాధి దినోత్సవం

### – డాక్టర్. జాషువా కాలేబ్ .కె కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పార్కిన్సన్స్ వ్యాధిని జేమ్స్ పార్కిన్సన్స్ తన ప్రచురణలో "షేకింగ్ పారాలిసిస్ అనే ఒక వ్యాసం" లో 1817 సంవత్సరంలో వివరిం చాడు. అతని పుట్టినరోజు జ్ఞాపకార్థం ఏప్రిల్ 11 ను ప్రపంచ పార్కిన్సన్స్ వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారు. ప్రజలలో అవగాహన కలిగించడానికి ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాదిగురించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పార్కిన్సన్స్ వ్యాధి మెదడు లోని సబ్ స్టాన్షియా నైగ్రా అనే భాగములో డోపమైన్ అనే రసాయణ లోపించడం వల్ల వస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధి 60 సంవత్స రాల వయస్సు తర్వాత తరచుగా వస్తుంది. ఈ వ్యాధి యొక్క లక్షణాలు ట్రాప్ అనే అక్షరాలతో సూచిస్తారు, టీ అనగా ట్రెమర్, అనగా చేతులు వనకటం, ఆర్ అనగా రిజిడిటి అనగా కాళ్లు ,చేతులు మరియు శరీరము బిగుతుగా ఉండటం, ఏ అనగా ఎకైనేసియా అనగా వ్యక్తి నిదాన మవటం, పి అనగా పోస్టురల్ ఇన్స్టెబిలిటీ అనగా నడకలో స్థిరత్వం లేకపోవటం.ఇది ట్రాప్ అనే ఎక్రోనిం గా గుర్తుంచుకో బడుతుంది. వ్యాధి ప్రారంభంలో గుర్తించ టానికి, నిర్ధారించటానికి నిపుణుడైన న్యూరోఫిజిషియన్‌ను చూడటం మరియు అటువంటి రోగులను నిర్లక్ష్యం చేయకుండా చికిత్స చేయటం చాలా అవసరం. చాలా తరచుగా వారు మందులతోనే మెరుగవటం జరుగుతుంది. కొంతమంది రోగులకు డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ అనే శస్త్రచికిత్స చికిత్స అవసరం కావచ్చు. ఇంట్రా జుజు నల్ లీవోడోపా జెల్ , అపో మార్ఫిన్ ఇం జెక్షన్ల వంటి అధునాతన ఔషదాలు పార్కి న్సన్స్ వ్యాధికి ఇటీవలి రోజుల్లో అందు బాటులోకి వచ్చాయి. పార్కిన్‌సన్స్ డీసీజ్ రోగులందరూ శారీరకం గా ఎక్కువసేపు చురుకుగా ఉండటానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మంచిది. కొన్నిసా ర్లు ఈ జబ్బు మానసిక ఔషధాలను ఉపయోగించడం, హెవీ మె టల్స్ వలన , హైడ్రో కె ఫా లస్ అనే వ్యాధి వల్ల కూడా పార్కింసోన్స్ వ్యాధిని పోలిన లక్షణాలు కనిపిస్తాయి. 20% కన్నా తక్కువ మంది రోగులలో ఈ వ్యాధి 40 సంవత్స రాల ముందు వస్తుంది. దీనిని యంగ్ ఆన్సెట్ పార్కిన్సన్స్ డిసీజ్ ) అంటారు. కొన్నిసార్లు ఇది జన్యు వారసత్వం కారణంగా కూడా వస్తుంది.

పార్కిన్సో నిజం ప్లస్ సిండ్రోమ్స్ అనేవి ఇందులోనే తీవ్రమైన తరహా వ్యాధులు, ఇందులో వ్యాధి యొక్క తీవ్రత ఎక్కువగా ఉంది తొం దరగా రోగి అచేతనం అవటం జరుగుతుంది.

వీటిలో ట్రాప్ లక్షణాలతో పాటు వారు తరచుగా పడిపోవడం, మింగడంలో కష్టం, మూత్రం పోయడంలో ఇబ్బంది, నిద్ర లేకపోవడం, జ్ఞాపకశక్తి లోపించడం, భ్రాంతులు మొదలైన ఇతర లక్షణాలు ఉంటాయి. ఈ రకమైన రోగులకు ప్రత్యేక శ్రద్ధ మరియు సంరక్షణ అవసరం, ఎందుకంటే వారు వ్యాధి యొక్క ప్రారంభ దశల నుండి విభిన్న సమస్యలను ఎదుర్కొంటుంటారు. పార్కిన్సన్స్ వ్యాధిని తగ్గించవచ్చు. అయితే ముందస్తు గుర్తింపు మరియు సత్వర చికిత్సతో రోగి సాధారణ జీవితానికి దగ్గరవుతారు.

# బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలంటే జగన్‌తోనే సాధ్యం...

### – వైసిపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపిద్దాం..
### – వాల్మీకి ఎస్టీ జాబితా పునరుద్ధరించుకుందాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బోయ వాల్మీకి వైఎస్ఆర్సిపి నాయకులు.

కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని వైయస్సా ర్సీపి బోయ వాల్మీకి నాయకుడు కలిసి హెూటల్ సుబ్బయ్య నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ ఓకే రాష్ట్రంలో రెండు రిజర్వేషన్లు అమలవుతున్న రాష్ట్రం ఏదీ లేదు. ఆంధ్రప్రదేశ్లో మాత్రమే వాల్మీకి బోయలు అటు ఎస్టీలుగా, ఇటు బీసీలుగా ఉన్నారని.. వాల్మీకి బోయలకు సమన్యాయం జరగాలంటే ఎస్టీ జాబితా పునరుద్ధరణ ఏకైక మార్గం. అలాంటి వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు వాల్మీకి బోయలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటుంటే.. సీఎం జగన్మోహన్ రెడ్డి వాల్మీకులకు రాజ్యాధికారంలో బాగా కల్పిస్తూ .. అనేక మందికి అవకాశాలు ఇచ్చారన్నారు. అలాగే వాల్మీకి బోయలకు ఎస్టీ జాబితా పునరుద్ధరి స్తానని హామీ ఇచ్చినందున వాల్మీకిలందరూ ఉరవకొండ నియోజక వర్గ వైసిపి అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డిని, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ ను ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. అలాగే వాల్మీకి తలారి రంగయ్య కళ్యాణదుర్గం అభ్యర్థిని బోయ వాల్మీకులు కట్టుకలసి గెలిపించుకోవాల్సిన బాధ్యత వాల్మీకి నాయకుల పై ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో.. స్థానిక ఎంపీటీసీ భర్త వైయస్సార్సీపి మండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజనేయులు, సంగమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామదుర్గం కిష్టప్ప, మండల ప్రచార విభాగ ప్రధాన కార్యదర్శి ఎడమల శివరావు, వార్డ్ మెంబర్ నరసింహులు, రామచంద్ర, యాలేరు చిన్న ఈశ్వరయ్య, బడకారు సుబ్బయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రామదుర్గం ఓబుళపతి, పాల్గొన్నారు.

## మద్రామాయణ ప్రవచన సప్తాహం..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని రెవిన్యూ కాలనీలో ఉన్న రామాలయంలో బుధవారం శ్రీ మద్రామాయణ ప్రవచన సప్తాహం నిర్వహించినట్లు రామాలయం కమిటీ కార్యదర్శి ఎం రాజా శేఖర రెడ్డి తెలియజేశారు. బుధవారం ఎం ప్రఫుల్ల రామ నవమి పండుగ ప్రశాస్త్యం గురించి వివరించారని తెలిపారు. 11 వ తేదీ సీత దేవి చరిత్ర,మాన్యశ్రీ ఆత్మవిదానంద, 12న రామాయణం ఇంటింటి కథ, 13న రామాలయం జాతికి సందేశం కె కె వి శర్మ , 14న రామాయణ ధర్మ స్వరూపుడు, 15న రామాయణం సేవ ధర్మం, చివరగా 16న రామాయణం రామ రాజ్యం మొదలగు ప్రవచన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. శ్రీ రామ నవమి సందర్భంగా టీటీడీ సహకారం తో నిర్వహించడం జరుగుతుందని టీటీడీ ధర్మ ప్రచారకుడు శ్రీ బాబు, కమిటీ కార్యదర్శి ఎం రాజా శేఖర రెడ్డి, సభ్యులు సి కృష్ణ మూర్తి, చంద్ర శేఖరాచారి తెలిపారు. ఈ ప్రవచనాలకు భక్తులు తరలివచ్చి రామ నామంలో స్మరించాలని తెలిపారు.



## మన వార్డు మన బాధ్యత.. సోషల్ వర్కర్ నూర్ బాబా..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మన వార్డు మన బాధ్యతగా ఒకటో డివిజన్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు సోషల్ వర్కర్ నూర్ బాబా. ఒకటవ డివిజన్ పరిధిలోని ఎంజీ కాలనీ ఎర్నాలకోటలో చాలాకాలంగా ఖాళీ స్థలంలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీటిలో దోమల వ్యాప్తి చెందుతుండడంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. ఈ క్రమంలో నూర్ బాబా తనవంతు బాధ్యతగా మున్సిపల్ కార్మికుల సహకారంతో దగ్గరుండి చెత్తాచెదారాన్ని మురికి నీటిని అక్కడి నుండి తొలగించారు. దీంతో స్థానిక ప్రజలు నూర్ బాబాను అభినందించారు.

## కార్యకర్తకు ఆర్థిక సహాయాన్ని అందించిన రవిశేఖర్ రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హించిన బైక్ ర్యాలిలో పాల్గొనేందుకు వస్తు ప్రమా దానికి గురైన కార్యకర్తకు వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయాన్ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి అం దించి దాతృత్వం చాటుకు న్నాడు. వివరాల్లోకి వెళ్ళితే ఏప్రిల్ 7 న వైకాపా విజయాన్ని కాంక్షిస్తూ నియోజక వర్గ అగ్ర, కీలక నేతల సారథ్యంలో పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీని చేపట్టింది. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు అగళి మండలం రామనపల్లి గ్రామానికి చెందిన పార్టీ వీరాభిమాని, సీనియర్ కార్యకర్త శ్రీరంగప్ప వస్తు మార్గమధ్య గంగులవాయి పాళ్యం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై బెంగళూరు నిమాన్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్నాడు. విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై ఎన్ రవి శేఖర్ రెడ్డి బాధిత కార్యకర్త వైద్య చికిత్సల నిమిత్తం 10 వేల రూపాయ లు ఆర్థిక సహాయాన్ని బాధితుడు శ్రీరంగప్ప బ్యాంక్ ఖాతాకు జమ చేసి దాతృ త్వాన్ని చాటుకున్నాడు.

## మహిళకు తీవ్ర గాయాలు..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామా నికి చెందిన అనితకు బుధవారం పెట్రోలు మంటతో తీవ్ర గాయా ల పాలైంది. గాయపడిన అనితను వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి మెరు గైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు బంధువులు తెలిపారు. ఈ సంఘ టనకు గల కారణాలు పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది.

### 12న కదిరిలో సైకిల్ రావాలి పేరుతో

# ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రచార కార్యక్రమం

**– ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ : టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ కుమారుడు, హిందూ పురం ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ రాష్ట్ర వ్యాప్త ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగం గా ఈ నెల 12న కదిరి లో సైకిల్ రావాలి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కదిరి టిడిపి, జనసేన, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట, జిల్లా అధ్యక్షులు బివి వెంకట్రాముడు మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ మొదటగా కదిరి పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి నరసింహస్వామి ఆలయంలో పూజా కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు షెడ్యూల్ కులాల, తండాల వాసులతో ఎమ్మెల్యే బాలకృష్ణ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపై మధ్యాహ్నం 3 గంటలకు పివిఆర్ ఫంక్షన్ హాల్ నుండి ర్యాలీగా పట్టణంలోని జీవి మాను సర్కిల్ చేరుకోవడం జరుగు తుంద న్నారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రసంగిస్తారని తెలి పారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగి స్తున్న జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని ప్రజలంతా కోరుకుం టున్నారని, మరింతగా ప్రజలకు చేరువ కావా లని ఉద్దే శంతో బస్సు యాత్ర చేపట్టడం జరిగింద న్నారు. ఇటీ వల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన



ప్రజాగాళం కార్యక్రమం, గతంలో యువనేత నారా లోకే ష్ చేపట్టిన శంకరావం కార్యక్రమం చేయడం కదిరి ప్రజలు పార్టీ శ్రేణు లు విజయ వంతం చేశారని, ఈ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గతంలోనూ బిజెపి జనసేన శ్రేణులను ఆహ్వానించడం జరిగిందని వారు సైతం పాల్గొనడం జరిగిందని, బాలకృష్ణ ప్రచార కార్యక్రమాన్ని సైతం విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి బీజేపీ జనసేన కార్యకర్తలు నాయ కులు అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయా లని ఎమ్మెల్యే అభ్యర్థి పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో కూటమి విజయభేరి..

- జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా పరిచయ సభ... ఆత్మీయ సమావేశం..
- నగరంలో భారీ బైక్ ర్యాలీ... మార్మోగిన నినాదాలు...
- రాయల్ ఫంక్షన్ హాల్ వద్ద గజమాలతో స్వాగతం... పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం..
- జనసేన ఆత్మీయతకు ముగ్ధులైన కూటమి అభ్యర్థులు దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ..
- వరుణ్ ఆదరణ అద్భుతం అంటూ ప్రశంస - భారీ జన సందోహంతో కిక్కిరిసిన ఫంక్షన్ హాల్..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో అనంత నగరంలో జనసేన ఆధ్వర్యంలో కూటమి విజయభేరి మోగించింది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి జనసేన జిల్లా అధ్యక్షులు అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో జన సైనికులు వీర మహిళలు నడుం బిగించారు. కూటమి అభ్యర్థులు జన శ్రేణుల పరిచయ సభ ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం అనంత నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక న్యూ టౌన్ జూనియర్ కళాశాల నుండి శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, జడ్పీ కార్యాలయం, అంబేద్కర్ ఫ్లైఓవర్ మీదుగా వందలాది ద్విచక్ర వాహనాలలో బైక్ ర్యాలీ చేరుకుంది. టి సి వరుణ్, కూటమి అభ్యర్థులు దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ లు స్వయంగా బైక్ లు నడుపుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. జై జనసేన జై పవన్ కళ్యాణ్.. జై టిడిపి జై చంద్రబాబు నినాదాలతో ప్రధాన కూడళ్ళు మార్మోగాయి. రాయల్ ఫంక్షన్ హాల్ వద్ద టి సి వరుణ్, కూటమి అభ్యర్థులు దగ్గుపాటి ప్రసాద్, అంబిక లక్ష్మీనారాయణ లకు జనసేన నాయకులు భారీ గజమాల ద్వారా స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన పరిచయ సభ ఆత్మీయ సమావేశానికి జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షత వహించారు. అర్బన్ నియోజకవర్గం లోని 50 డివిజన్లు, నాలుగు పంచాయతీల జనసేన నాయకులను కూటమి అభ్యర్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా టి సి వరుణ్ మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు





పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. జనసేన తరపున తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అధికార అహంకార వైసిపి ఆటలు ఇక సాగవన్నారు. కావున అనంతపురం పార్లమెంట్, అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు కూటమి అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుపాటి ప్రసాద్ లను ఆదరించి ఆశీర్వదించాలని వరుణ్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో ఇంత భారీ కార్యక్రమాన్ని నిర్వహించడం కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందన్నారు. కమిట్మెంట్ కలిగిన జనసేన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక వైసిపి ప్రభుత్వాన్ని కూలదోయాలంటే ఐక్య పోరాటంతో ముందుకెళ్లాలని అంబిక లక్ష్మీనారాయణ అన్నారు. అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ.. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు ఇంత భారీ సంఖ్యలో తరలిరావడం చూస్తుంటే తన విజయం తథ్యమని.. మెజార్టీయే తరువాయి అని అనిపిస్తోందన్నారు. టిసి వరుణ్ తమ పట్ల చూపుతున్న ఆదరణ అద్భుతమని ప్రశంసించారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలకాలని దగ్గుపాటి ప్రసాద్ కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం సీనియర్ నాయకులు జనసైనికులు వీర మహిళలు పార్టీ శ్రేణులు, జనసేన మద్దతు తెలిపే కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.